క్లుప్తంగా

ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు



దంతాలపల్లి: మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థినులు గుగులోతు హాసిక, బానోత్ దీపిక, పెద్దముప్పారం ఉన్నత పాఠశాల విద్యార్థిని నాగేశ్వరి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనువాస్ మంగళవారం తెలిపారు. విద్యార్థినులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థికి సన్మానం



కేసముద్రం: కేసముద్రం విలేజిలోగల వివేకవర్ధిని హైస్కూల్ పూర్వ విద్యార్థి భూక్య మహేష్‌చంద్ర ఐఐటీ వారణాసిలో సీటు సాధించాడు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఆధ్వర్యంలో ఆ విద్యార్థిని ఘనంగా సన్మానించారు.

చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు దోపిడీ అరికట్టి విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని మాదిగ హక్కుల దండోర జిల్లా అధ్యక్షుడు హెచ్.వెంకటేష్ మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఎదుట మంగళవారం సంఘం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు వెంకన్న, సాయిచందర్, సురేష్, రవీందర్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్లు, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పి.రాజయ్య కోరారు. పెన్షనర్ల సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, ప్రతినిధులు నాగేశ్వర్, బందు నారాయణ, వెంకట నారాయణ, రాములు, పూల్‌సింగ్, సోమయ్య పాల్గొన్నారు.

నేడు మంద కృష్ణమాదిగ రాక

నెహ్రూసెంటర్: జిల్లాకు నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమిలో దివ్యాంగులు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించగా గుడిసెల ప్రాంతాన్ని పరిశీలిస్తారని తెలిపారు.

అధికారంలోకి వస్తే అన్నివర్గాలకు భరోసా

బయ్యారం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలకు భరోసా ఉంటుందని పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రజలకు వివరించడంలో భాగంగా మంగళవారం ఆమె మండలంలోని కొత్తగూడెం, కస్తూరినగర్, రామచంద్రాపురం, బయ్యారం పంచాయతీల పరిధిలోని పలుగ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌నాయక్, రవినాయక్, పంతులు, బాబు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పూర్తి చేయాలి

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రీజనల్ డైరెక్టర్, అప్పిలేట్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహీద్ మసూద్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. సిబ్బందితో సమావేశమై పలు అంశాలను చర్చించారు. సుభాష్‌వీధికి చెందిన ఓ మహిళ ఫిర్యాదుపై విచారణ జరిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కమిషనర్ మున్వర్ అలీ, ఇన్‌చార్జ్ మేనేజర్ నాగరాజు, మున్సిపల్ ఏఈ హార్థిక, టౌన్ ప్లానింగ్ సర్వేయర్ రమేష్ పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే రైతులకు పట్టాలు

గార్ల: కమ్యూనిస్టు పార్టీల పోరాటాల ఫలితంగానే కేసీఆర్ ప్రభుత్వం పోడు భూముల రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చిందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. నాయకులు శ్రీనివాసరావు, వెంకన్న, సక్రు, రామారావు పాల్గొన్నారు.

శంకుస్థాపన

బయ్యారం: మండల కేంద్రంలో రూ.22లక్షల జెడ్పీ నిధులతో నిర్మించనున్న పలు సీసీ రహదారుల నిర్మాణానికి మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ బిందు శంఖుస్థాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చలపతిరావు, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ శైలజ, మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యులు బాబా, ఉపసర్పంచ్ కవిత పాల్గొన్నారు.

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ, వెట్టిచాకిరి పాలనకు వ్యతిరేకంగా పోరాడి తుపాకీ గుండుకు నెలకొరిగిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. అదే విధంగా దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో గిరిజనుల ప్రయోజనాల కోసం బ్రిటీష్ సైనికుల తుపాకీ గుండ్లకు బలైన అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు



నెహ్రూసెంటర్: దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: ఆమనగల్‌లో..



తొర్రూరు: నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు



బయ్యారం: నివాళులర్పిస్తున్న నాయకులు



కేసముద్రంలో..



మరిపెడ రూరల్: వీరారంలో ..



గార్లలో..



నెల్లికుదురులో..

స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్/చిన్నగూడూరు: స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కోసం ఈనెల 8న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 10గంటలకు మానుకోట మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పూల్ చంద్ మంగళవారం తెలిపారు. నాల్గో తరగతి విద్యార్థులు 01-09-2013 నుంచి 31-08-2014 మధ్యలో పుట్టిన వారై, మూడో తరగతి పాసై ఉండాలని, ఐదో తరగతికి 01-09-2012 నుంచి 31-08-2013 మధ్యలో పుట్టిన వారై, నాల్గో తరగతి పాసై ఉండాలన్నారు. ఆసక్తి గల క్రీడకారులు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. ఫిజికల్ టెస్టు ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయికి ఎంపికలు నిర్వహిస్తామని సూచించారు. పూర్తి వివరాలకు 94940 35806, 94942 440840 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

భగీరథ నీరు సరఫరా చేయాలి

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ 26వార్డు పరిధిలో గల భగత్ సింగ్ కాలనీ, విక్రమ్ నగర్ కాలనీలకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ టి.ప్రసన్నరాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ మహ్మద్ ఫాతిమా, వేణుగోపాల్‌రెడ్డి, శంకర్, షబ్బీర్, యాదగిరి, గౌస్, మహేందర్ పాల్గొన్నారు.

మాట నిలుపుకున్న మహనీయుడు కేసీఆర్

- ఎమ్మెల్యే శంకర్‌నాయక్



గూడూరు: చిన్నఎల్లాపురంలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గూడూరు: గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం పోడు భూములకు పట్టాలిచ్చి మాట నిలుపుకున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని చిన్న ఎల్లాపురంలో మంగళవారం సీతానగరం, భూపతిపేట, వెంగంపేట, చిన్న ఎల్లాపురం గ్రామాలలోని గిరిజనులకు ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన పోడు భూములకు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోడు భూములకు పట్టాలపై ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని, ప్రతీ ఒక్కరికీ పట్టాలిప్పించే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సుజాత, ఎంపీడీఓ రోజారాణి, తహశీల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్‌లు కట్ల భవాని విష్ణుగౌడ్, బాలూనాయక్, జెడ్పీ కోఆప్షన్ ఎండి. ఖాసీం, నాయకులు శోభన్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, పెద్దకాసు కుమారస్వామి, శోభన్‌బాబు, బొద్దుగొండ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు, సురేందర్ పాల్గొన్నారు.

రైతు రాజ్యమే ప్రభుత్వ ధ్యేయం

నెల్లికుదురు: రైతు రాజ్యం తేవడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఇనుగుర్తి మండలం మీట్యాతండా, నెల్లికుదురు మండలంలోని హేమ్లాతండా గ్రామాల పరిధిలో పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నరేష్, వీరన్న ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతు శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, రైతు మండల గ్రామ కోఆర్డినేటర్లు కాసం వెంకట్‌రెడ్డి, బైరు కొమురయ్య పాల్గొన్నారు.

కేసముద్రం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని భవానిగడ్డ తండా, బేరువాడ, పెద్దమోరి తండా జీపీలలో పోడు రైతులకు పట్టాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఇందిరానగర్ కాలనీ జీపీలో లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలను మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుల ఫోరం జిల్లా అధ్యక్షుడు షరీఫ్ మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ మల్సూర్, ఉప సర్పంచ్ మంగమ్మ పాల్గొన్నారు.

రేపటినుంచి ఎమ్మెల్యే పర్యటన

కురవి: ఈనెల 6వ తేదీ నుంచి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సీరోలు మండలంలో పర్యటించడం జరుగుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య తెలిపారు. మంగళవారం సీరోలు మండలం చింతపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6న చింతపల్లి, రేకుల తండా, సీరోలు, కొర్లకుంట తండా, సక్రాంనాయక్ తండా జీపీలు, 7వ తేదీన బీల్యానాయక్ తండా, కాంపల్లి, బూర్గుచెట్టు తండా, 8న గోప తండా, ఉప్పరిగూడెం, తాళ్ల సంకీస, వస్రాం తండా జీపీల్లో పర్యటనలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ దొంగలి నర్సయ్య, నాయకులు పిచ్చిరెడ్డి, రవినాయక్, రాంచంద్రారెడ్డి, బాలాజీ, బానోత్ రమేష్ పాల్గొన్నారు.

రూ.5వేల విరాళం

గార్ల: మండలంలోని ముల్కనూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ఇంటర్‌నెట్, వైఫై సౌకర్యం కల్పించేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న గంగావత్ వెంకన్న రూ.5వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చదువుకొన్న పాఠశాలపై మమకారంతో విరాళం అందజేశానని తెలిపాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం.ఆర్ వెంకట్రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఉమాగౌరీ

నెహ్రూసెంటర్: జనాభా పెరుగుదల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాగౌరీ అన్నారు. ఈనెల 11వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులకు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి మంగళవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఓరియంటేషన్ ట్రెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాగౌరీ మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ అంబరీష్, డాక్టర్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జ్ డిప్యూటీ డెమో కేవీ రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్‌రెడ్డి, డీపీఎంఓ రుక్ముద్దీన్, పురుషోత్తం, వైద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



తొర్రూరు: మాట్లాడుతున్న సోమయ్య

తొర్రూరు: బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, లేగా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 8న వరంగల్‌లో నిర్వహించే ప్రధాని మోదీ సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, నాయకులు సురేష్, రామ్మోహన్‌రెడ్డి, శంకర్, రవిబాబు పాల్గొన్నారు.

మరిపెడ: ఈనెల 8న హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే విజయ్ సంకల్ప సభను జయప్రదం చేయాలని డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడా పూర్ణచందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కాంతమ్మ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లింగ్యానాయక్, టౌన్ అధ్యక్షుడు జగదీష్, రాములు నాయక్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న బాలికలు, సంఘం నాయకులు

కురవి: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. మంగళవారం కురవిలో నూతనంగా నిర్మించిన బాలికల ఆశ్రమ పాఠశాల భవనం ఎదుట సంఘం ఆధ్వర్యంలో బాలికలు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు నూతన భవనం నిర్మించి మూడేళ్లు అయిందన్నారు. బాలికలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళీ, మహేష్, వెంకటేశ్, వాసు, ప్రణీత్ పాల్గొన్నారు.

దయన్నతోనే నియోజకవర్గ అభివృద్ధి



పెద్దవంగర: కేక్ కట్ చేస్తున్న నాయకులు

పెద్దవంగర: రాష్ట్ర మంత్రి దయాకర్‌రావుతోనే నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మంత్రి దయాకర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, నాయకులు పాలకుర్తి యాదగిరావు, ముత్తినేని శ్రీనివాస్, కనుకుంట్ల వెంకన్న, శ్రీరామ్ సంజయ్, సుధీర్ పాల్గొన్నారు. మండలంలోని పోచంపల్లి గ్రామంలో మంత్రిపై అభిమానంతో స్థానిక ఎంపీటీసీ బానోతు విజయ, ఆమె భర్త సోమన్నలు వారి పొలంలో నాటు వేస్తున్న క్రమంలో కేక్ తెప్పించి కూలీల సమక్షంలో కట్ చేశారు.

తొర్రూరు: మంత్రి జన్మదినం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చేపట్టారు. పార్టీ నాయకులు పట్టణంలోని పాటిమీది ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

రుణం ఇప్పిస్తానని మోసం

- 2.75 తులాల బంగారు ఆభరణాలు అపహరణ

మహబూబాబాద్ రూరల్: గుర్తు తెలియని ఓ మహిళ మరో మహిళకు రుణం ఇప్పిస్తానని మోసం చేసి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన దుబ్బ పద్మ ఆటోలో జిల్లా కేంద్రానికి వస్తుంది. అదే ఆటోలో ప్రయాణిస్తున్న ఓ గుర్తు తెలియని మహిళ పద్మకు రుణం ఇప్పిస్తానని మాయమాటలు చెప్పింది. దీంతో ఆమె మాటలు నమ్మిన పద్మ జిల్లా కేంద్రంలోని గోగుల మల్లయ్య బజారు వద్ద ఆటో దిగింది. వెంటనే సదరు గుర్తు తెలియని మహిళ రుణం పొందాలంటే ఫొటో దిగాలి అని పద్మతో చెప్పింది. బంగారం ఒంటిపై ఉంటే రుణం రాదు అని నమ్మబలికి ఆమెతో చెప్పగా వెంటనే తన మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు పుస్తెల తాడు, చెవికి ఉన్న పావు తులం కమ్మలను తీసి పద్మ గుర్తు తెలియని మహిళకు ఇచ్చింది. వెంటనే ఆ మహిళ అక్కడ నుంచి పరారైంది. దీంతో తాను మోసపోయానని గ్రహించి బాధితురాలు జరిగిన సంఘటనపై మహబూబాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది.

జీపీ నిర్మాణానికి భూమి పూజ

చిన్నగూడూరు: మండలంలోని పగిడిపల్లి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి పంచాయతీరాజ్ డీఈ శ్రీరామకోటి మంగళవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ మంగు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అక్రమ అరెస్టులు అన్యాయం

కురవి: జిల్లా కేంద్రంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని సీపీఎం మండల కార్యదర్శి మలిడి కోటయ్య మంగళవారం అన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, మల్లయ్య, ఉప్పలయ్య, కృష్ణయ్య, జ్యోతిబసు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలు

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు విద్యతోపాటు ఈపోటీ ప్రపంచంలో అన్నిరంగాల్లో రాణించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ ఆర్.సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలిక పాఠశాలలో మంగళవారం రిజర్వు బ్యాంక్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. జీ20 సన్నాహక సదస్సుల్లో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ రూ.7,500, తృతీయ రూ.5వేలను నగదు బహుమతిని, ధ్రువపత్రాలను ఆర్‌బీఐ అధికారి నితిష్ అందజేశారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మధు, ఫైనాన్షియల్ కౌన్సిలర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

బయ్యారం: గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6న నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ రాష్ట్ర జేఏసీ వర్కర్స్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ చలపతిరావుకు సమ్మె నోటీసును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఇఫ్టూ నాయకులు వెంకన్న, సూర్యం, సిబ్బంది ఆదిశేషులు, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

దంతాలపల్లి: మండలంలో వేములపల్లి, రామానుజపురం గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో భాగంగా జరుగుతున్న పనులను ఎంపీడీఓ విజయలక్ష్మి మంగళవారం పరిశీలించారు.

ధరల పెరుగుదలతో ఇబ్బందులు

కేసముద్రం: నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనర్సయ్య, భాస్కర్, శ్రీను, రాజు, నరేష్ పాల్గొన్నారు.

6నుంచి జీపీ సిబ్బంది సమ్మె

మరిపెడ: ఈనెల 6నుంచి కారోబర్లు, బిల్ కలెక్టర్లు, సహాయ కార్యదర్శులు కనీస వేతనం కోసం సమ్మె చేపట్టనున్నట్లు సంఘం మండల కార్యదర్శి అలువాల యాదగిరి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె సైరన్ మోగించనున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం ఎంపీడీఓ ధన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుగులోతు నరేష్, గంగుల మహేష్, వేణుగోపాలచారి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

డోర్నకల్: ఈనెల 10న మహబూబాబాద్‌లో ఎరుకల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి కోరారు. మంగళవారం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మైసయ్య, ప్రశాంత్, రాంమోహన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి మంత్రి సహకారం

తొర్రూరు రూరల్: పాఠశాలల అభివృద్ధికి మంత్రి దయాకర్‌రావు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ అన్నారు. రాష్ట్ర మంత్రి దయాకర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని సర్పంచ్ లింగన్నగౌడ్ సహకారంతో మంగళవారం మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో టై, బెల్టులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం స్వాతి, ఉప సర్పంచ్ ధరావత్ రవి, ఉపాధ్యాయుడు రఘు పాల్గొన్నారు.

యువత పోరాడాలి

మరిపెడ రూరల్: బహుజనుల రాజ్యస్థాపన కోసం యువత ముందుండి పోరాడాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు అన్నారు. మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో పార్టీ గ్రామ జనరల్ బాడీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్ల లక్ష్మణ్ , జినక కృష్ణమూర్తి, నాగరాజక, లింగన్న, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

శిఖం భూమిలో మట్టి కట్టల తొలగింపు

డోర్నకల్: డోర్నకల్ మండలం తొడేళ్లగూడెం గ్రామ పరిధిలోని కన్నెగుండ్ల పెద్దచెరువు శిఖం భూమిని ఆక్రమించి ఏర్పాటు చేసిన మట్టికట్టలను మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు తొలగించారు. పెద్ద చెరువు శిఖం భూమిని కొంతమంది ఆక్రమిస్తున్నారని చెరువు ఆయకట్టు రైతులు ఇటీవల గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ డీఈ భీమా, ఏఈ సామ్రాట్ చెరువు శిఖాన్ని పరిశీలించి శిఖం స్థలాన్ని ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన మట్టి కట్టలను తొలగించారు. ఆక్రమణలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని డీఈ భీమానాయక్ తెలిపారు.

పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

బయ్యారం: అనేక సంవత్సరాలుగా మిర్యాలపెంటలో పోడు భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పోడు సాగుదారులు బాబు, హరి, సూరయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రక్త పరీక్షలు

కొత్తగూడ: లేబర్ కార్డుదారులకు సీఎస్‌ఈ ఆధ్వర్యంలో మంగళవారం రక్త పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా సీఎస్‌ఈ జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. అట్టడుగు స్థాయి ప్రజలకు ఆధునిక వైద్యం అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు సహాయం చేయడంలో ముందుంటుందని స్ఫూర్తి వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి అన్నారు. సొసైటీ సహకారంతో మండలంలోని గడ్డిగూడెం తండా ప్రాథమిక పాఠశాలలో కొండ్లె వెంకటకుమార్ కుమారుడు కొండ్లె జతన్ రాజన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పాఠశాలలోని విద్యార్థులు 25 మందికి బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత కొండ్లె వెంకటకుమార్, సర్పంచ్ భూక్య వస్రాం, హెచ్‌ఎం రాంజీ, విద్యా కమిటీ చైర్మన్ బాదావత్ హరిదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.